TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 44 | శనివారం, మే 25, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

## ఎన్నికల వేళ.. ఈసీని అలా ఆదేశించలేం : సుప్రీం

2లో..



## అది ఒకప్పుడు మా దేశమే అని చెప్పా..



2లో..

- పాక్ పర్యటనపై మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు

## నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

భద్రాచలం పారా మెడికల్ కళాశాల వద్ద ఆందోళన

2లో..



## సోనియాను ఏ హోదాలో ఆహ్వానిస్తారు

కాంగ్రెస్ మయంలో పరాయి పాలన ప్రతిదీ ఢిల్లీ ఆదేశాల మేరకు చేయాల్సిందే మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు




2లో..

## ఆన్‌లైన్‌లో యాదాద్రి సేవలు తిరుమల తరహాలో అందుబాటులోకి..



2లో..

## రాకేశ్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి: జగదీశ్ రెడ్డి

సూర్యాపేట,మే24: ఎమ్మెల్సీ ఎన్నికల్లోపట్టభద్రులు ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కోర్టుల ఆవరణలో బార్ అసోసియేషన్ న్యాయవాదులను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు అభ్యర్థించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి గత ప్రభుత్వ పథకాలను కూడా కొనసాగించడం లేదని విమర్శించారు. తొమ్మిదేళ్ల పాలనలో ప్రతి ఒక్కరిని ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. రాష్ట్రంలో ఐదు నెలలు అధికారంలో ఉండి విద్యుత్ నిర్వహణను ఆగం చేశారని విమర్శిం చారు. నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేదని దాటవేస్తున్నారు. రైతు పండించిన పంటకు బోనస్ కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఓటు వేస్తున్నామంటే మన గొంతును అభ్యర్థికి ఇస్తున్నట్లేనని స్పష్టం చేశారు.

ప్రశ్నించే గొంతు ప్రశంసించే గొంతుగా మారిందని, అందుకే ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలపై విషం చిమ్మడం బాధాకరం: హరీశ్‌రావు




**హైదరాబాద్,మే,24:** భారాస ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషం చిమ్మడం బాధాకరమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "జనాభా అవస రాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు కేసీఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా వేగంగా అడుగులు వేసింది. 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. లేని పోని ఆరోపణలు చేస్తోంది. టిమ్స్ ఆస్పత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్‌అండ్ బీ శాఖ మంత్రిమాట్లాడటం దురదృష్టకరం. త్వరితగతిన టిమ్స్‌ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు పెంచాలి. అంతే గానీ చవకబారు వ్యాఖ్యలు చేసి స్థాయిని మరింత తగ్గించుకోవద్దని సూచిస్తున్నా" అని హరీశ్ రావు పేర్కొన్నారు.

## కవిత బెయిల్ పిటిషన్లపై వాదనలు సోమవారానికి వాయిదా

**న్యూడిల్లీ,మే,24:**

దిల్లీ మద్యం కేసులో అరెస్టయిన భారాస ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్లపై దిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. బెయిల్‌పై మే 27న కౌంటర్ దాఖలు చేస్తామని సీబీఐ తెలిపింది. జూన్ 7న ఛార్జిషీట్ దాఖలు చేయ నున్నట్లు కోర్టుకు వెల్లడించింది. మరోవైపు కవిత బెయిల్ పిటిషన్‌పై ఈడీ కౌంటర్ దా ఖలు చేసింది. ఈ కేసులో వాదనలు వినిపిం చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఈడీ తర పు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ పాలసీ ఈడీ,సీబీఐ కేసుల్లో కవిత పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంటూ ట్రయల్ కోర్టు బెయిల్ నిరాకరిం చింది. మార్చి16న లిక్కర్ పాలసీఈడీ కేసు లో,ఏప్రిల్11న సీబీఐ కేసులో కవిత అరెస్టయిన సంగతి తెలిసిందే.కవిత ప్రస్తుతంజ్యుడీ షియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. పీఎంఎల్‌ఏ సెక్షన్-19ప్రకారం.. కవిత అరెస్ట్‌చట్ట విరుద్ధమని,ఆమె రూ.100కోట్లు చెల్లించి నట్లుఎక్కడా ఆధారాలు లేవని ఆమెతరపు న్యాయవాది కోర్టులో గట్టిగా వాదించారు.



## బీఆర్ఎస్ అభ్యర్థి గోల్డ్ మెడలిస్ట్.. కాంగ్రెస్ అభ్యర్థి బ్లాక్ మెయిలర్

### ఎవరిని ఎన్నుకుంటారో తేల్చుకోండి : కేటీఆర్

**యాదాద్రి భువనగిరి,మే,24:**

మోసగాళ్ల మాటలను నమ్మి గోసపడొద్దని అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ చెప్పారు. అయినా కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేశారు. నేడు కాంగ్రెస్ పార్టీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలోని బాలాజీ గార్డెన్‌లో నిర్వహించిన మునుగోడు నియోజక వర్గ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ కావాల్నా, కరెంట్ కావాల్నా? అనే విషయంలో రైతులు, గీత కార్మికులు ఆలోచన చేయాలన్నారు.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి 2లక్షల రుణాలు తెచ్చుకోండి మాఫీ చేస్తా అని చెప్పిండు. డిసెంబర్ 9 రుణ మాఫీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో దొడ్డు బియ్యానికి బోనస్ ఇస్తామని చెప్పి, ప్రభుత్వం ఏర్పడ్డాక సన్న వడ్లకే ఇస్తానని మాట మార్చి మోసం చేశారన్నారు. ఈ ఉప ఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏంపోదు, కానీ ప్రశ్నించే గొంతును మండలికి పంపించాలన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎన్ని పార్టీలు మారిండు, రేవంత్ రెడ్డి ,రాజగోపాల్ రెడ్డి ఎలా తిట్టుకున్నారో మీకు తెలుసు. మునుగోడులో ఎన్నో ఏండ్ల నుంచి ఉన్న ఫ్లోరైడ్ను తరిమికొట్టిన ఘనత కేసీఆర్‌ది అని గుర్తు చేశారు. వెయ్యేండ్లు గుర్తుండి పోయేలా యాదాద్రి దేవాలయాన్ని నిర్మించింది కేసీఆఆర్ కాదా? అని ప్రశ్నించారు. పదేండ్ల నిజం, ఆరు నెలల అబద్ధం మీ ముందుంది సూచించారు.రేవంత్ రెడ్డి లాంటి ఇంద్ర జాలకున్ని తాను ఎక్కడా చూడలేదన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ జారి చేస్తానని నిరుద్యోగులను మోసం చేసిండని విమర్శించారు. రాకేష్ రెడ్డి పేద కుటుంబంలో పుట్టిన రైతు బిడ్డ. బిట్స్ బిలానిలో చదివిన వ్యక్తిని గెలిపించాలన్నారు.



## సాంకేతిక లోపంతో చక్కర్లు కొట్టిన హెలీకాప్టర్..

### పరుగులు తీసిన ప్రయాణికులు



**కేదార్‌నాథ్:,మే,24:** పవిత్ర చార్‌ధామ్ యాత్ర లో ఒకటైన కేదార్‌నాథ్‌కు బయల్దేరిన యాత్రికులకు త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. వారు ప్రయాణిస్తున్న హెలీకాప్టర్ లో సాంకేతిక లోపం తలెత్తి గాల్లో చక్కర్లు కొట్టింది. అయితే,పైలట్ అప్రమత్తత వల్ల వారంతా సురక్షితంగా బయటపడ్డారు. కేస్ట్రల్ ఏవియేషన్‌కు చెందిన హెలీకాప్టర్ సిర్సీ నుంచి కేదార్‌నాథ్‌కు బయల్దేరింది. అందులో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తుండగా గాల్లో చక్కర్లు కొడుతూ హెలిప్యాడ్‌కు సుమారు 100 మీటర్ల దూరంలో గడ్డి నేలపై ల్యాండ్ అయ్యింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి సురక్షితంగా ల్యాండ్ చేయడంతో ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది.

ఈ ఘటనతో అక్కడ ఉన్న పర్యాటకులు భయభ్రాంతులకు గురయ్యారు. గట్టిగా కేకలు వేస్తూ అక్కడినుంచి పరుగులు తీశారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రమాదం జరగలేదు. హెలీకాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఆరుగురు ప్రయాణికులు, పైలట్ సురక్షితంగా ఉన్నారు. సిర్సీ నుంచి కేదార్‌నాథ్ ధామ్‌కు ఆరుగురు ప్రయాణికులతో వస్తున్న హెలికాప్టర్‌ను కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా అత్యవసర ల్యాండింగ్ చేయాల్సివచ్చింది. సాంకేతిక సమస్యకు గల కారణాలపై విచారణ కొనసాగుతోంది" అని జిల్లా విపత్తు నిర్వహణ అధికారి తెలిపారు. గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లతో కూడిన చార్ ధామ్ యాత్ర మే 10న ప్రారంభమైంది. హిందువులకు ఈ యాత్ర ఎంతో పవిత్రమైనది. సాధారణంగా చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్-మే నుంచి అక్టోబర్-నవంబర్ వరకు జరుగుతుంది. ఇది యమునోత్రి నుంచి మొదలై, గంగోత్రి, కేదార్‌నాథ్ మీదుగా సాగి, చివరకు బద్రీనాథ్‌లో ముగుస్తుంది. ఈ యేడాది యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉండడంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం యాత్రికులందరికీ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసింది.

# ఎన్నికల వేళ.. ఈసీని అలా ఆదేశించలేం : సుప్రీం కోర్టు



మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,మే,24:** లోక్‌సభ ఎన్నికల వేళ ఓటింగ్‌కు సంబంధించిన తుది సమాచారాన్ని పోలింగ్ కేంద్రాల వారీగా వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ప్రస్తుతం పరిగణనలోకి తీసుకునేందుకు భారత సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. అలా ప్రచురించేం దుకు ఈసీ భారీ స్థాయిలో మానవ వనరులను సమకూర్చుకోవాల్సి ఉంటుందని అభిప్రాయప డింది. ఇప్పటికే ఐదు దశల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతానికి ఈసీని అలా ఆదేశించలేమని తెలిపింది. లోక్‌సభ ఎన్నికలు పూర్తైన తర్వాత ఈ అంశంపై సాధారణ బెంచ్ విచారణ చేస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టం చేసింది. ప్రతి దశలో పోలింగ్ పూర్తయిన 48 గంటల్లోగా బూత్‌ల వారీగా ఓటింగ్ శాతాలను ఈసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని కోరుతూ 'ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం' సుప్రీం కోర్టులో ఇటీ వల మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై 2019లోనే ఏడీఆర్ ఓ పిటిషన్‌ను దాఖలు చేసింది. తాజాగా వేసిన మధ్యంతర పిటిషన్‌ను విచారించిన సుప్రీం ధర్మాసనం.. వారం రోజుల్లోగా స్పందనను తెలియజేయాలని మే 17న ఈసీని ఆదేశించింది. అయితే, పిటిషన్‌దారు చేసిన డిమాండును వ్యతిరేకించిన కేంద్ర ఎన్నికల సంఘం.. అలా సమాచారం ప్రచురిస్తే ఎన్నికల ప్రక్రియకు హాని కలుగు తుందని, యంత్రాంగం గందరగోళానికి గురవుతుందని వివరణ ఇచ్చింది.

# నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

## భద్రాచలం పారా మెడికల్ కళాశాల వద్ద ఆందోళన

మొదటి పేజీ తరువాయి

భద్రాచలం,మే24 : నర్సింగ్ విద్యార్థిని అనుమానాస్పద మృతికి నిరసనగా భద్రాచలం పారా మెడికల్ కళాశాల వద్ద విద్యార్థులు, బంధువులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. దీంతో ఇక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నర్సింగ్ విద్యార్థిని కారుణ్య గురువారం ఉదయం అపస్మారక స్థితిలోకి వెళ్లారు. కళాశాల ప్రాంగణంలో గాయాలతో పడి ఉన్న ఆమెను.. యాజమాన్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందింది. విద్యార్థిని మృతితో పారా మెడికల్ కళాశాల వద్ద శుక్రవారం బంధువులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వాసుపత్రి నుంచి ర్యాలీగా కళాశాల వద్దకు వచ్చారు. కారుణ్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలకు వచ్చిన చైర్మన్‌పై దాడికి విద్యార్థులు, బంధువులు యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక నర్సింగ్ కళాశాల విద్యార్థిని కారుణ్య (18) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ నేపథ్యంలో ఆమె బంధువులు.. కళాశాల ఎదుట శుక్రవారం ఆందోళనకు దిగారు. ఆమె కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని.. అలాగే నర్సింగ్ కళాశాలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



గురువారం ఉదయం కళాశాలలో కారుణ్య అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఈ విషయాన్ని గమనించిన కాలేజీ యాజమాన్యం.. ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించింది. ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతూ.. సాయంత్రం మరణించింది. దీంతో ప్రభుత్వాసుపత్రి నుంచి కళాశాల వరకు కారుణ్య మృతదేహంతో ఆమె బంధువులు, కళాశాల విద్యార్థులు ర్యాలీగా చేరుకుని.. ఆందోళన చేపట్టారు. ఆ క్రమంలో కళాశాల వద్దకు చేరుకున్న చైర్మన్‌పై కారుణ్య బంధువులు దాడికి యత్నించగా.. వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు.

# ఆన్‌లైన్‌లో యాదాద్రి సేవలు

## తిరుమల తరహాలో అందుబాటులోకి

యాదాద్రి,మే24 : తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం తర్వాత ఇలా వైకుంఠంగా పేరుందిన తిరుమల తరహాలో యాదాద్రిలో ఆలయనిర్మాణం, మాధవీధులు, స్వామివారి పూజ కైంకర్యాలు, ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు, ప్రసాదాలతో తెలంగాణ తిరుమలగా రూపుదిద్దుకుంది. తిరుమల తరహాలో యాదాద్రి సేవలను, దర్శనాలను ఆన్‌లైన్ చేయాలని యోచిస్తున్నారు. ఇది యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించే భక్తులకు శుభవార్తగా చెప్పుకోవాలి రోజు రోజుకు లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయ పునర్నిర్మాణం తరవాత గణనీయంగా యాత్రికుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. పెద్ద సంఖ్యలో ఆలయానికి భక్తులు వస్తున్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రీశుడి దర్శనం కోరి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతి తిరుమల దేవస్థానం తరహాలోనే యాదాద్రి ఆలయంలో కూడా టికెట్లను ఆన్‌లైన్‌లో పొందే విధంగా ఏర్పాటు చేసింది ఈ పుణ్యక్షేత్రానికి భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. మరోవైపు వీఐపీ, వీవీఐపీ, రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల సిఫార్సులపై వచ్చే భక్తులకు 300 రూపాయల టికెట్‌తో బ్రేక్ దర్శనం కల్పిస్తున్నారు. రూ.150 చెల్లించి శీఘ్రదర్శనం ఆన్ లైన్ లో నమోదుకు అవకాశం ఉండగా, ప్రస్తుతం అన్ని సేవలను ఆన్ లైన్ అందుబాటులోకి దేవస్థానం తీసుకు వచ్చింది. ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ను సందర్శించి టికెట్స్ బుక్



చేసుకోవచ్చు. ఇక ఇదే వెబ్ సైట్ నుంచి ఈ హుండీ ద్వారా డొనేషన్స్ కూడా ఇవ్వవచ్చు. ఆన్ లైన్ బుకింగ్ ద్వారా గంట ముందు దర్శన, పూజ కైంకర్యాలకు బుకింగ్ చేసుకునే అవకాశం యాదగిరిగుట్ట దేవస్థానం కల్పించింది.ఆన్ లైన్ బుకింగ్ లో పేరు,గోత్రం, పూజ వివరాలు,ఫోన్ నంబర్,మెయిల్ ఐడీ, తేదీ,ఎన్ని టికెట్లు, అడ్రస్, ఆధార్ నెంబర్, ఆలయ సందర్శన వేళ వంటి వివరాలు నింపాలి. ఆన్ లైన్ బుకింగ్, కౌంటర్ లో కంప్యూటరైజ్డ్ టికెట్లు పొందిన భక్తులకు తూర్పు రాజగోపురం వద్ద టికెట్లపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆలయంలోనికి అనుమతిస్తారన్నారని ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. ఇది మంచి ఆలోచన అని భక్తులు కూడా ఆహ్వానిస్తున్నారు.

# ఉపాధి కూలీలకు సౌకర్యాలు తప్పనిసరి:కలెక్టర్

ములుగు, :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచే విధంగా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దినసరి వేతనం రూ.250 కల్పించే విధంగా చూడాలన్నారు. ఉపాధి హామీకి సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించాలని, కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని సూచించారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ అన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈనెల 24 నుంచి 31 వరకు జరగనున్న సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లాలో మొత్తం 782 మంది మొదటి సంవత్సరం, 255 మంది రెండో సంవత్సరం విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం



12 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కేంద్రాలకు నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండాలని, తాగునీరు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సౌకర్యం కల్పించాలన్నారు.

# ఖాళీ స్థలాలు.. సమస్యలకు నిలయాలు

జనగామ: జనావాసాల్లో ఖాళీ స్థలాలు మురికి నీటితో కుంటలుగా మారి, కంపు కొడుతున్నాయి. యజమానుల నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజలకు పాట్లు తప్పడం లేదు. వర్షాకాలం ముందే వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇటీవల నాలుగైదు పెద్ద వానలు కురిశాయి. భావి అవసరాల దృష్ట్యా కొందరు ఇళ్ల స్థలాలను కొని వదిలేస్తున్నారు. ఆయా కాలనీల్లో గృహ నిర్మాణాలు ఊపందుకుని, ప్లాట్లకు విలువ పెరిగిన పిదప చూద్దాంలే అనుకొని ఏళ్ల తరబడి వదిలే యడంతో చెత్త, ముళ్లకంప చెట్లు పెరిగి దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. వర్షాకాలంలో మురుగు, వరద నీరు ప్లాట్లలోకి చేరి మురుగునీటి మడుగులుగా మారుతున్నాయి. జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ, సాయినగర్, శ్రీవిల్లాస్ కాలనీ, జీఎంగోకుల్‌నగర్, బాలాజీనగర్, జ్యోతినగర్, ప్రగతినగర్, దుర్గానగర్, శామీర్‌పేట తదితర 20 ప్రాంతాల్లో ఆవాసాల మధ్య ఖాళీ స్థలాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ప్లాట్లు ఖరీదు చేసేవారు రిజిస్ట్రేషన్ అనంతరం, మున్సిపల్‌లో తమ పేరిట ఆస్తి మార్పిడి చేయించుకోవాలి. దీని వల్ల డబుల్ రిజిస్ట్రేషన్ ప్రమాదాన్ని నివారించవచ్చు. ఆస్తి మార్పిడితో, సదరు స్థలం ఆస్తి పన్ను పరిధిలోకి వస్తుంది. దీన్ని తప్పించుకునేందుకు మ్యుటేషన్‌కు దూరంగా ఉంటున్నారని అధికారులు అంటున్నారు. ఖాళీ స్థలాల మ్యుటేషన్, అసెస్‌మెంట్‌పై దృష్టిసారిస్తే, ఖాళీ స్థలాల నిర్వహణలో నిర్ల క్ష్యం వహించే వారికి నోటీసులు జారీ చేయవచ్చు.

# అది ఒకప్పుడు మా దేశమే అని చెప్పా..: మోదీ

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,మే,24:**దాయాది పాకిస్థాన్ ఆందోళనలకు ప్రధాన కారణం తానేనని అన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ దేశం ఎంత శక్తిమంతమైందో తాను స్వ యంగా అక్కడికి వెళ్లి పరిశీలించానని అన్నారు. ఈసందర్భంగా పొరుగుదేశాన్ని ఉద్దేశిస్తూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. పాక్ వద్ద అణుబాంబులు ఉన్నాయని, ఆ దేశాన్ని భారత్ గౌరవించాలంటూ ఇటీవల కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యవహారంపై మోదీ మరోసారి స్పందించారు. ఈసందర్భంగా 2015లో తన లాహోర్ పర్యటన ను గుర్తుచేసుకున్నారు. "నేను వ్యక్తిగతంగా పాకిస్థాన్ వెళ్లి ఆ దేశం ఎంత శక్తిమంతమైందో పరిశీలించాను. నేను లాహోర్‌లో పర్యటించినప్పు డు ఓ జర్నలిస్టు మాట్లాడుతూ.. వీసా లేకుండా తమ దేశానికి ఎలా వచ్చానని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. 'ఒకానొక సమయంలో ఇది మా భారత్‌లో భాగమే కదా' అని అప్పుడు నేను వారితో అన్నాను. ఈ మధ్య పాక్ ప్రభుత్వం ఆందోళనలో ఉంది. దానికి నేను కూడా ఓ మూలకారణమని నాకు తెలుసు. వారు ఆందోళన చేయడంలో అర్థం ఉంది. కానీ, మన దేశంలోనూ కొంతమంది వ్యక్తులు (కాంగ్రెస్ నేతలను ఉద్దేశిస్తూ) దాయాదిపై సానుభూతి చూపిస్తున్నారు. ముంబయి పేలుళ్లకు పాల్పడిన కసబ్ మనవాడేనంటూ మరో నేత అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు విన్నప్పుడుసిగ్గుతో తల కొట్టేసినట్లు అవుతుంది" అనిమోదీ హస్తం



పార్టీపై విమర్శలు గుప్పించారు. ఇక, నిన్న పంజాబ్‌లోని పటియాలా సభలో ప్రధాని మాట్లాడుతూ.. కర్తార్‌పుర్ సాహిబ్ గురుద్వారాపై వ్యాఖ్యలు చేశారు. 1971 యుద్ధంలో 90,000 మందికి పైగా పాక్ సైనికులు భారత్‌కు లొంగిపోయారని, అప్పుడు తానుఅధికారంలో ఉండి ఉంటే ఆ సైనికులను విడుదల చేసే ముందు పాక్ నుంచి కర్తార్‌పుర్ సాహిబ్‌ను వెనక్కి తీసుకునేవాడినని మోదీ అన్నారు. 2015 డిసెంబరు 25న అఫ్గానిస్థాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ తిరిగొస్తూ లాహోర్‌లో ఆకస్మికంగా దిగిన సంగతి తెలిసిందే. ఆ రోజు నాటి ప్రధాని నవాజ్ షరీఫ్ పుట్టినరోజు కావడంతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 2004 తర్వాత ఓ భారత ప్రధాని దాయాది దేశంలో అడుగుపెట్టడం అదే తొలిసారి.

# సోనియాను ఏ హోదాలో ఆహ్వానిస్తారు

## మాజీమంత్రి జగదీశ్ రెడ్డి




మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట,మే24: జూన్ 2న సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం మళ్లీ పరాయి పాలనలోకి వెళ్లిందని జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో సగం పాలన ఢిల్లీ నుంచి చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్న ఢిల్లీలో అనుమతి తీసుకుని చేయాలి. రాష్ట్ర హక్కులు, నదీ జలాలను హరిస్తున్నారని విమర్శించారు. పదేళ్లుగా ఎంతో బాగా పాలన చేశాం.

2014 జూన్ రెండు నుంచి 2023 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ వాళ్లు పరిపాలించుకున్నారు. మళ్లీ దురదృష్టవశాత్తు పరాయి పాలన వచ్చి ఢిల్లీపై ఆధార పడాల్సిన దురదృష్టం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కరెంట్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సెల్‌ఫోన్ లైట్లతో హాస్పిటల్స్‌లో ఆపరేషన్లు చేస్తున్న విషయాలు పత్రికల్లో వచ్చాయంటే అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దాడులు చేసి అక్రమ కేసులు పెట్టినా తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కేసీఆర్ వైపే చూస్తున్నారని తెలిపారు.

## రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

# స్పాట్‌లో ముగ్గురు దుర్మరణం



**హైదరాబాద్,మే,24:**

ఆర్టీసీ, బస్సు ఢీకొని ముగ్గురు దుర్మరణం పాలైన ఘటన రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కల్వకుర్తి నుంచి హైదరాబాద్‌కు అతివేగంతో వస్తున్న కారు రాంనుంతల శివారులోకి రాగానే హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తున్న బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కారులో ఇరుకున్న మృతదేహాలను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు.


# పొదుపు పద్దులో అక్రమాలకు అడ్డుకట్ట

పెద్దపల్లి :స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీలో పారదర్శకత పాటించేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) అవసరమైన చర్యలు తీసుకుంటోంది. అతివల పొదుపు ప్రాతిపదికన బ్యాంకర్లు లింకేజీ రుణాలు మంజూరు చేస్తున్నారు. సభ్యులు వాటిని నెల వారీ కిస్తుల రూపంలో తిరిగి చెల్లిస్తున్నారు. లింకేజీతో పాటు స్త్రీనిధి, గ్రామైక్య, మండల సమాఖ్యల నుంచి కూడా మహిళలు రుణాలు పొందుతున్నారు. బ్యాంకు లింకేజీ రుణాల విషయంలో పెద్దగా సమస్య లేదు. గ్రామైక్య, స్త్రీనిధి రుణాలకు మాత్రం ప్రతి సంవత్సరం ఆడిట్ నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నియమించిన ఆడిటర్లు దస్త్రాలతో కుస్తీ పడుతున్నారు. ఈ నెలాఖరులోగా శత శాతం ఆడిట్ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. గ్రామైక్య సంఘాల రుణాల పంపిణీపై ఆడిటర్లు నిశితంగా పరిశీలిస్తున్నారు. ప్రతి వీవోకు అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి ఉంటారు. క్షేత్ర స్థాయిలో వీవోఏ(విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో దస్త్రాలను నమోదు చేస్తున్నారు. కొన్ని చోట్ల వీవోఏలు, సంఘాల కార్యవర్గ సభ్యులతో కుమ్మక్కై సొమ్ము స్వాహా పర్వానికి పాల్పడుతున్నారు. దీంతో సంఘాల నగదు నిల్వ,



జమ, ఖర్చులపై ఆడిటర్లు ఆరా తీస్తున్నారు. ఆన్‌లైన్‌లోనూ పరిశీలిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 61 మండల సమాఖ్య, 1,955 గ్రామైక్య సంఘాల పరిధిలో 49,448 స్వశక్తి సంఘాల లావాదేవీలు నిర్వహిస్తున్నారు. నెలాఖరులోపు ఆడిట్ నివేదికలు పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలున్నాయి. కాగా ఆడిట్ ప్రక్రియపై ఎండల తీవ్రత ప్రభావం చూపింది.

# నకిలీ విత్తన విక్రేతలపై ఉక్కుపాదం



భువనగిరి:వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. ముందస్తుగానే వానలు కురిసే అవకాశం ఉండటంతో రైతులు నాణ్యమైన విత్తన ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా పెట్టిన పెట్టుబడి, పంటకాలం వృథా అయ్యే ప్రమాదం ఉంది. అన్నదాతల అమాయకత్వం, నిరక్షరాస్యతను ఆసరా చేసుకుని పల్లెల్లో నాసిరకం విత్తనాలు అంటగట్టే అవకాశం ఉంది. ఈ విషయమై జిల్లా వ్యవసాయ యంత్రాంగం అప్రమత్తమైంది. టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటుచేసి తనిఖీలు ముమ్మరం చేసింది. గత సంవత్సరం పలు కారణాల వల్ల ఆలేరు, భువనగిరి, వలిగొండ ప్రాంతాల్లో విత్తనాలు విక్రయిం చిన కొన్ని దుకాణాల యజమానులపై అధికారులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# కోమటిరెడ్డికి ఆ విషయంలో అవగాహన లేదు: హరీష్ రావు



హైదరాబాద్: జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాటు ఆ దిశగా వేగంగా అడుగులు వేశామని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి విషం చిమ్మడం బాధాకరమైన విషయమన్నారు. 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, లేని పోని ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. ఆస్పత్రులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టిమ్స్ ఆసుపత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్ అండ్ బి శాఖ మంత్రి మాట్లాడటం దురదృష్టకరమైన విషయమన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆసుపత్రి నిర్మాణం జి౦14 అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని చురకలంటించారు. "ఎక్కువ అంతస్తులు ఉంటే రోగులు ఇబ్బంది పడతారని ముసలి కన్నీరు కార్చుతున్న మంత్రికి ఏం చెప్పాలో అర్థం కావడంలేదు. ఏప్రిల్ 5, 2022 న జైపూర్ లో నాటి రాజస్థాన్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదు?, ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సిఎం అరవింద్ కేజ్రీవాల్ డిల్లీలో నిర్మిస్తున్న 22 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదు?, నిజంగా పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, త్వరితగతిన టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి" అని హరీష్ రావు డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు పెంచాలి కానీ చవకబారు వ్యాఖ్యలు చేసి స్థాయిని మరింత తగ్గించుకోవద్దని సూచించారు.

# ఉనికి కోసమే బీఆర్ఎస్ శవరాజకీయాలు.. మంత్రి జూపల్లి



హైదరాబాద్: ఉనికి కోసమే బీఆర్ఎస్ శవరాజకీయాలు చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. శుక్రవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. తాను, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్‌పై ఎప్పుడైతే తిరుగుబాటు చేశామో.... అప్పుడు ఆ పార్టీపై కోలుకోలేని దెబ్బపడిందని... ఆ కోపంతో తనపై బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శ్రీధర్ రెడ్డి హత్యను రాజకీయంగా వాడుకోవడానికి తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మృతుడికి అనేక వివాదాల్లో ప్రమేయం ఉందన్నారు. ఈ హత్యపై పూర్తి వివరాలు తెలియకుండా తప్పుడు ఆరోపణలు సరికాదన్నారు. శ్రీధర్ రెడ్డి కుటుంబంలో భూతగాదాలు ఉన్నాయని, ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్నారు. ఈ విషయం మండలంలో అందరికీ తెలుసునని చెప్పారు. కారణం ఏదైనా కావొచ్చు... ఈ అంశంపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలని దోషులకు శిక్ష పడాలన్నారు. బీఆర్ఎస్ హత్యా రాజకీయాలు చేయడం సరికాదన్నారు. గతంలో తమ కార్యకర్తలు చనిపోయినప్పుడు తాము ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు చేయలేదన్నారు. హత్యలకు, రాజకీయాలకు ముడిపెట్టి మాట్లాడటం సరికాదన్నారు. శ్రీధర్ రెడ్డికి ఆయన కుటుంబంతోనే తగాదాలు ఉన్నాయని జూపల్లి పేర్కొన్నారు. కానీ కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ హత్యలో ఎవరి ప్రమేయం ఉందో పోలీసులు తేలుస్తారన్నారు. కానీ తనపై అసత్య ప్రచారం సరికాదన్నారు. కేటీఆర్‌కు దమ్ముంటే గ్రామానికి వచ్చి ప్రజలను అడిగి నిజం తెలుసుకోవాలని సూచించారు. ఈ హత్య కేసులో సీబీఐ విచారణకు జ్యుడీషియల్ విచారణకు కూడా సిద్ధమన్నారు. హత్య విషయంలో తనపై నిందలు వేస్తోన్న కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# లోక్ సభ బరిలో 121 మంది నిశానిలు




న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఐదు విడతల పోలింగ్ ముగిసింది. ఇక ఆరో విడత శనివారం జరగనుండగా, ఏడవదైన చివరి దశ పోలింగ్ జూన్ 1న జరగనుంది. ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదలకానున్నాయి. అయితే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గురించి ఏడీఆర్ కీలక రిపోర్ట్ బయటపెట్టింది. ఇందులో ఆసక్తికర విషయాలు ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 8360 మంది అభ్యర్థులలో దాదాపు 121 మంది అభ్యర్థులు నిరక్షరాస్యులని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తన తాజా నివేదికలో వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం.. 359 మంది 5వ తరగతి వరకే చదువుకున్నట్లు తెలిపింది. 647 మంది అభ్యర్థులు 8వ తరగతి వరకు చదువుకున్నారు. 1,303 మంది అభ్యర్థులు తాము 12వ తరగతి ఉత్తీర్ణులయ్యామని, 1,502 మంది అభ్యర్థులు తాము గ్రాడ్యుయేట్ డిగ్రీని కలిగి ఉన్నారని ప్రకటించుకున్నారు. ఇక డాక్టరేట్ పొందిన అభ్యర్థులు 198 మంది ఉన్నారు. మొదటి దశ ఎన్నికలలో 639 మంది అభ్యర్థులు తమ విద్యార్హతలను 5, 12వ తరగతులని చెప్పగా.. 836 మంది అభ్యర్థులు గ్రాడ్యుయేట్ స్థాయి లేదా అంతకంటే ఎక్కువ అర్హతలు కలిగి ఉన్నారు. 26 మంది నిరక్షరాస్యులని చెప్పారు. నలుగురు తమ విద్యార్హతలను వెల్లడించలేదు. రెండో దశలో 533 మంది అభ్యర్థులు తమ విద్యా అర్హతలు 5, 12వ తరగతుల మధ్య ఉన్నాయని ప్రకటించగా, 574 మంది అభ్యర్థులు గ్రాడ్యుయేట్లు లేదా అంతకంటే ఎక్కువ చదివామని వెల్లడించారు. దాదాపు 37 మంది అక్షరాస్యులమని, ఎనిమిది మంది నిరక్షరాస్యులని చెప్పగా ముగ్గురు తమ విద్యార్హతలను అందించలేదు.

# నాలుగు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి బిభవ్ కుమార్



న్యూఢిల్లీ: స్వాతి మాలివాల్ దాడి కేసులో నిందితుడిగా ఆరోపితుడైన కేజ్రీవాల్ అసిస్టెంట్ బిభవ్ కుమార్ ను ఢిల్లీ తీస్ హజారీ కోర్టు నాలుగు రోజులు జుడీషియల్ కస్టడీకి పంపించింది. ఆయనని మళ్ళీ మే 28న కోర్టు ముందు హాజరుపరుస్తారు. ఇదిలావుండగా బిభవ్ న్యాయవాదులు సిసిటివి ఫుటేజ్, డివిఆర్ లు సేకరించి భద్రపరచమని దరఖాస్తు చేసుకున్నారు. "ఈ సిసిటివి ఫుటేజ్ లు కేసును రుజువు చేస్తాయి. వారు అనేక సార్లు సోదాలు చేసి సిసిటివి ఫుటేజ్ లు తీసుకెళ్లారు. ఎన్ని ఫుటేజ్ లు ఉన్నాయన్నది మాకు తెలియదు. కానీ ఆ ఫుటేజ్ లను భద్రపరచాలని మేము కోరుతున్నాము" అని బిభవ్ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. కానీ వారికి ప్రతికూలంగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నివాసానికి స్వాతి మాలివాల్ అక్రమంగా ప్రవేశించిందని, పైగా తనని వ్యక్తిగతంగా దూషించిందని బిభవ్ ప్రతి ఫిర్యాదును దాఖలు చేశారు. కాగా ఢిల్లీ పోలీసులు భిభవ్ కుమార్ ను గత వారం అరెస్టు చేశారు. స్వాతి మాలివాల్ తన ఆరోపణలో బిభవ్ కుమార్ తనను ఏడెనిమిది సార్లు చెంప పగుల కొట్టాడని, తాను ఏడ్చినా, లాగిపారేశారని, ఛాతీ, కడుపు, పొత్తి కడుపులో తన్నారని మే 13న ఫిర్యాదు చేసింది. పెండింగ్ క్రిమినల్ కేసులో విజిలెన్స్ డిపార్ట్ మెంట్ బిభవ్ కుమార్ ను గత నెల సర్వీసుల నుంచి తొలగించింది. బిభవ్ కుమార్ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కు పర్సనల్ అసిస్టెంట్(పిఏ).

# యూపీఎస్సీకి చంద్రబాబు లేఖ



అమరావతి: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. ఐఏఎస్ కన్ఫర్మేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని కోరారు. ఇప్పుడు కన్ఫర్మేషన్ ప్రక్రియ చేపట్టడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఇంకా ముగియనందున ఇప్పుడు కన్ఫర్మేషన్ ప్రక్రియ సరికాదని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు. సీఎంవోలో ఉన్నవారికే పదోన్నతులు పరిమితం చేశారని ఆరోపించారు. కన్ఫర్మేషన్ జాబితా తయారీలో పారదర్శకత లేదని విమర్శించారు. ఐఏఎస్ కన్ఫర్మేషన్ జాబితాను పునఃపరిశీలించాలని చంద్రబాబు యూపీఎస్సీకి విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చే వరకు కన్ఫర్మేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని కోరారు.

# ఆ ఎంపిని దారుణంగా చంపి... మృతదేహాన్ని ముక్కలుగా నరికి... చర్మాన్ని వలిచి



కోల్‌కతా: బంగ్లాదేశ్‌కు చెందిన ఎంపి మహమ్మద్ అన్వర్ ఉల్ అనర్‌ను అతి దారుణంగా హత్య చేసిన సంఘటన పశ్చిమ బెంగాల్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎంపి మహమ్మద్ అన్వర్ ఉల్ చికిత్స నిమిత్తం పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కతాకు వచ్చాడు. టౌన్‌హాల్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి ఇద్దరు పురుషులు, ఒక మహిళతో కలిసి వెళ్లారు. మహిళతో హనీట్రాప్ చేయించి సదరు ఎంపిని హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేశారు. అపార్ట్‌మెంట్‌లో అన్వర్ గొంతు నులిమి చంపారు అనంతరం మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికి దుర్వాసన రాకుండా పసుపు పూయడంతో పాటు ఫ్రీజులో భద్రపరిచారు. శరీర భాగాల అనవాళ్లు తెలియకుండా ఉండటానికి చర్మాన్ని వలిచారు. అనంతరం శరీర భాగాలను ప్లాస్టిక్ బ్యాగ్‌లో పెట్టి పలు ప్రదేశాలలో పడేశాడు. బంగ్లాదేశ్ ఎంపి అదృశ్యం కావడంతో విచారణలో భాగంగా బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు వచ్చిన వలసదారు జిహాద్ హవల్దార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా తామే హత్య చేశామని ఒప్పుకున్నారు. బంగ్లాదేశ్ సంతతికి చెందిన అమెరికా పౌరుడు అఖ్తరు జమాన్ సదరు ఎంపికి మంచి స్నేహితుడిగా ఉన్నాడు. అఖ్తరు జమాన్ చెప్పడంతో తాము సదరు ఎంపిని చంపేశామని పోలీస్ విచారణలో హవల్దార్ ఒప్పుకున్నారు. మే 12న కోల్‌కతాలోని మరో స్నేహితుడి ఇంట్లో మహమ్మద్ అన్వర్ బస చేశారు. పని ఉందని బయటకు వెళ్లిన ఎంపి తిరిగి రాకపోవడంతో ఆయన స్నేహితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా హవల్దార్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా హత్య చేశానని ఒప్పుకున్నాడు. అమెరికాలో ఉండే అఖ్తరు జామన్ హత్య చేయమని చెప్పడంతో తాము మర్డర్ చేశామని హవాల్దార్ ఒప్పుకున్నాడు.

# భద్రాచలంలో నర్సింగ్ విద్యార్థిని మృతి..

## ఎమ్మెల్యేను నిలదీసిన విద్యార్థి సంఘాలు



**భద్రాచలం:** భద్రాచలంలో నర్సింగ్ విద్యార్థిని పగిడిపల్లి కారుణ్య అనుమానాస్పద మృతి ఉద్రిక్తతకు దారి తీసింది. విద్యార్థిని మరణానికి నిరసనగా కాలేజీ ఎదుట ఆమె కుటుంబసభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని.. నర్సింగ్ కాలేజీని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. ఈ క్రమంలో కాలేజీకి వద్దకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.. యాజమాన్యంతో మాట్లాడారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేతో బాధిత విద్యార్థిని బంధువులు, విద్యార్థి సంఘాలు వాగ్వాదానికి దిగాయి. నిందితుల తరపున వచ్చారా? అని నిలదీశారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో కారుణ్య బంధువులకు సర్దిచెప్పేందుకు ఎంత ప్రయత్నించినప్పటికీ వినిపించుకోలేదు. దీంతో విసుగుచెందిన ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**అసలేం జరిగిందంటే..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలో పగిడిపల్లి కారుణ్య (17) బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్నది. గురువారం తెల్లవారుజామున 3:40 గంటలకు ఓ విద్యార్థిని బాత్‌రూం వెళ్లేందుకు బయటకు రాగా కారుణ్య కళాశాల ఆవరణలో రక్తపు గాయాలతో పడి ఉన్న విషయాన్ని గమనించి తోటి విద్యార్థినులతో కలిసి హాస్టల్ వార్డెన్‌కు తెలిపింది. వెంటనే 108 వాహనంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ రాత్రి 8.30 గంటలకు మృతి చెందినట్టు ఎస్పై విజయలక్ష్మి తెలిపారు. దవాఖాన వద్ద కారుణ్య తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగగా గిరిజన, దళితసంఘాల నాయకులు మద్దతు పలికారు. భద్రాచలం ఏఎస్పీ దవాఖాన వద్దకు వచ్చి సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. కాగా కారుణ్య శరీరంపై గాయాలు ఉండటంతో విద్యార్థిని మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హాస్టల్‌లో గుర్తుతెలియని వ్యక్తులు ఆమెపై దాడి చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం కాలేజీ వద్దకు చేరుకున్న మృతురాలి బంధువులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.

# విరిగిపడిన కొండచరియలు: 100 మంది మృతి



పపువా న్యూ గినియా: కొండచరియలు విరిగిపడడంతో వంద మంది మృతి చెందిన సంఘటన పపువా న్యూ గినియా దేశం ఎన్గా ప్రావిన్స్‌లో జరిగింది. కావోకలం గ్రామంలో కొండచరియలు విరిగిపడడడంతో 100 మందికి పైగా గ్రామస్థులు దుర్మరణం చెందారు. సంఘటన పపువా న్యూ గినియా రాజధాని పోర్ట్ మోర్స్‌కు వాయువ్య దిశకు 600 కిలో మీటర్ల దూరంలో జరిగింది. భారీగా కొండ చరియలు విరిగిపడడంతో వందల ఇండ్లు కూలిపోయాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వెల్లడించింది. రెస్క్యూ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఆ గ్రామంలో బంగారు గనులు ఉన్నాయి. అధికారికంగా ప్రభుత్వం ఇంకా ప్రకటించలేదు.

# సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారు ? : జగదీష్ రెడ్డి



సూర్యాపేట : జూన్ 2న సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారు? తెలంగాణ రాష్ట్రం మళ్లీ పరాయి పాలనలోకి వెళ్లిందని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో సగం పాలన ఢిల్లీ నుంచి చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్న ఢిల్లీలో అనుమతి తీసుకుని చేయాలి. రాష్ట్ర హక్కులు, నదీ జలాలను హరిస్తున్నారని విమర్శించారు. పదేళ్లుగా ఎంతో బాగా పాలన చేశాం. 2014 జూన్ రెండు నుంచి 2023 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ వాళ్లు పరిపాలించుకున్నారు. మళ్లీ దురదృష్టవశాత్తు పరాయి పాలన వచ్చి ఢిల్లీపై ఆధార పడాల్సిన దురదృష్టం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కరెంట్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సెల్‌ఫోన్ లైట్లతో హాస్పిటల్స్‌లో ఆపరేషన్లు చేస్తున్న విషయాలు పత్రికల్లో వచ్చాయంటే అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.

# సహజీవనం ఎస్ఐ, కానిస్టేబుల్ సస్పెండ్



సిద్దిపేట: పరాయి స్త్రీతో సహజీవనం చేస్తున ఎస్ఐతో పాటు ఓ కానిస్టేబుల్ సస్పెండ్ చేసిన సంఘటన సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల్లో జరిగింది. పోలీసులు తలెఇపిన వివరాల ప్రకారం సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో కొమురవెల్లివలో ఎం నాగరాజు అనే వ్యక్తి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. కరీంనగర్ జిల్లా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ అనే వ్యక్తి కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఎస్ఐ నాగరాజు, కానిస్టేబుల్ శ్రీనివాస్ తన భార్యలకు విడాకులు ఇవ్వకుండా ఇతర మహిళలతో అక్రమ సంబంధం పెట్టుకున్నట్టుగా ఆరోపణలు వచ్చాయి.

ఎస్ఐ నాగరాజు భార్య ఏకంగా తన పిల్లలతో కలిసి కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సిద్దిపేట పోలీస్ కమిషనర్ విచారణ జరిపించారు.

# దూరదర్శన్‌లోకి ఏఐ యాంకర్లు వచ్చేశారు

హైదరాబాద్: రైతుల కోసం ప్రారంభించిన ప్రత్యేక ఛానెల్ "డిడి కిసాన్" మే 26తో తొమ్మిదేళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ సందర్భంగా దూరదర్శన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఏఐ యాంకర్లను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపింది. న్యూస్ రీడింగ్ కోసం ఏఐ క్రిష్, ఏఐ భూమి పేరిట ఇద్దరు యాంకర్లను తీసుకురానున్నట్లు వెల్లడించింది. దీంతో దేశంలో ఏఐ యాంకర్లు ఉన్న తొలి ప్రభుత్వ టీవీ ఛానల్ ఇదే అవుతుంది. ఈ యాంకర్లు ఏఐ కనెక్టెడ్ కంప్యూటర్లని ఇవి కూడా మనుషుల్లాగే పనిచేస్తాయని డీడీ కిసాన్ తెలిపారు. ఈ ఏఐ యాంకర్లు వ్యవసాయ రంగ పరిశోధనలు, మార్కెట్‌లో ధరలు, ప్రభుత్వ పథకాలు అలాగే వాతావరణ సమస్యలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని అందజేస్తారని.. ఈ ఏఐ యాంకర్లు 50 భాషల్లో మాట్లాడగలరని డీడీ కిసాన్ వెల్లడించింది.